వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- గుడిహత్నూర్‌లోని పీహెచ్‌సీ తనిఖీ

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

గుడిహత్నూర్, ఫిబ్రవరి 24 : వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో చికిత్స తీసుకుంటున్న రోగులతో ఆయన మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట డాక్టర్ శ్యాంసుందర్, మాజీ సర్పంచ్‌లు ఆడె శీల, జాదవ్ సునీత, బీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

భీమన్న దేవుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నేరడిగొండ, ఫిబ్రవరి 24 : బుగ్గారం(బీ) గ్రామ సమీపంలో గల గుట్టపైన వెలసిన భీమన్న దేవుని జాతరను శనివారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతరలో సమస్యలపై ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం కుప్టి గ్రామంలో నిర్వహించిన శబరిమాత పల్లకీ ఊరేగింపులో పాల్గొని పల్లకీ మోశారు. అలాగే బుగ్గారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రోల్‌మామడ సమీపంలోని శ్రీ గురుసాహెబ్ బాబా వద్ద నిర్వహించిన బండారా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, శంకర్, రాములు, బాబులాల్, ప్రతాప్‌సింగ్, గులాబ్‌సింగ్, కరణ్‌సింగ్, సురేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

జైనథ్, ఫిబ్రవరి 24 : ఉపాధి హామీ పథకం కింద కామాయి గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణానికి డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, సంతోష్, భూమారెడ్డి, పోతారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ విఠల్, మాజీ సర్పంచ్‌లు వైద్య ఉమేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలను సంరక్షించాలి

- అదనపు డీఆర్డీవో కుటుంబరావ్
- నర్సరీల సందర్శన

ఇచ్చోడ: నర్సరీని పరిశీలిస్తున్న అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కుటుంబరావ్

ఇచ్చోడ, ఫిబ్రవరి 24: నర్సరీలో పెంచే ప్రతి మొక్కను సంరక్షించాలని, పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పెంచాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కుటుంబరావ్ అన్నారు. శనివారం మండలంలోని అడెగామ(కే), సాత్‌నంబర్ గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను సందర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్న అందరికీ పనులు కల్పించాలన్నారు. ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలన్నారు. జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ సూర్యప్రకాశ్, మండల ఉపాధి హామీ అదనపు ప్రోగ్రాం అధికారి నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 24 : జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని అదనపు డీఆర్డీవో కుటుంబరావు అన్నారు. మండలంలోని పిప్పిరి, గిర్నూర్, బజార్‌హత్నూర్ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన కూలీలతో మాట్లాడారు. రాబోయే వేసవిలో పనులు దొరకక వలసలు వెళ్లే ప్రజనీకానికి ఉపాధి హామీ పనులు ఎంతో గాను తోడ్పాడుతాయన్నారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పనికి తగ్గ వేతనం ఎప్పటికప్పుడు కూలీల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం పల్లెపార్కు, వన నర్సరీలను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు నీరు పడుతూ ఉండాలని సూచించారు. వన నర్సరీలో కొన్ని చోట్ల కేవలం కవర్లలో మట్టినింపి అలాగే వదిలేయడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరగా కవర్లలో సీడ్ విత్తనాలు నాటాలని సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

26న ఇంద్రవెల్లిలో హీరాసుక జయంతి

ఇంద్రవెల్లి: కరపత్రాలు విడుదల చేస్తున్న జడ్పీటీసీ ఆర్కా పుష్పలత

ఎదులాపురం, ఫిబ్రవరి 24 : ఇంద్రవెల్లిలోని మార్కెట్ యార్డులో ఈ నెల 26వ తేదీన హీరాసుక జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుర్వ నగేశ్, పూసం ఆనందరావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఆదివాసీ పర్దాన్ సమాజ్ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హీరాసుక జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. జయంతి వేడుకలకు 9 తెగల ఆదివాసులు హాజరుకావాలన్నారు. సమావేశంలో నాయకులు మెస్రం శంకర్, సుభాష్, మాధవ్, సిడాం రాంకిషన్, పురోషోత్తం, సునీల్, నారాయణ, జనార్దన్, దీపక్, శేషారావు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ నెల 26వ తేదీన ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే హీరాసుక జయంతి వేడుకలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జడ్పీటీసీ ఆర్కా పుష్పలతతో కలిసి ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ పెద్దలు విడుదల చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆమె నివాసానికి వెళ్లి మర్యాదపుర్వకంగా కలిసి హీరాసుక జయంతి వేడుకల గురించి జడ్పీటీసీకి వివరించారు. కార్యక్రమంలో నాయకులు భరత్, మురహరి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కలశంతో శోభాయాత్ర

ఉట్నూర్, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని పాత ఉట్నూర్ లక్కీషాబంజారా నగర్‌లో నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయానికి కలశంతో శనివారం భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక వినాయక్‌చౌక్‌లోని అయ్యప్ప ఆలయం నుంచి పాత ఉట్నూర్ వరకు భక్తులు భారీ ర్యాలీ తీశారు. అనంతరం కాలనీపెద్దలు భీంరావ్ మాట్లాడుతూ కాలనీలో సోమవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దన్‌లాల్, పవార్ కృష్ణ, రాథోడ్ ఉత్తమ్, రాథోడ్ రవీందర్, జాదవ్ అమృత్‌లాల్, విష్ణు పాల్గొన్నారు.

ర్యాలీ తీస్తున్న భక్తులు

దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 24 : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(హెచ్‌పీఎస్) రామంతపూర్‌లో ఒకటో తరగతిలో లక్కీ డ్రా ద్వారా ప్రవేశం కల్పించుటకు ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఎస్సీడీవో భగత్ సునీతా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 24 నుంచి మార్చి 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 1 జూన్ 2017 నుంచి 31 మే 2018 మధ్య కాలంలో జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.లక్ష 50వేలు, రూ.2లక్షలు మించి ఉండరాదన్నారు. ఇతర వివరాలకు 6281510601 సెల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు

ఎంఎల్‌హెచ్‌సీ ఉద్యోగానికి ...

ఎదులాపురం, ఫిబ్రవరి 24 : ఎన్‌హెచ్ఎం పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీ(మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగానికి సంబంధించిన దరఖాస్తు ఫారం, పూర్తి వివరాలు కార్యాలయ నోటీసు బోర్డుపై ఆన్‌లైన్ వైబ్‌సైట్ http://adilabad.telangana.gov.in లో ఉంచడం జరిగిందన్నారు. ఈ నెల 26 నుంచి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. 2020 విద్యా సంవత్సరానికి పట్టభద్రులైన స్టాఫ్‌నర్స్ (బీఎస్సీ నర్సింగ్), స్టాఫ్‌నర్స్ (జీఎన్ఎం) అభ్యర్థులు కమ్యూనిటీ హెల్త్‌లో ఆరు నెలల బ్రిడ్జ్ కోర్సులు పూర్తి చేసిన వారు మాత్రమే ఉద్యోగానికి అర్హులని పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 24: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం నాగోబా ఆలయంలో సంఘం నాయకులు, పూజారి మెస్రం షేకుతో కలిసి ఎస్ఐ సునీల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఉయిక విష్ణు, కాల్లే పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బోథ్, ఫిబ్రవరి 24 :యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. శనివారం పట్నాపూర్ గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, జడ్పీటీసీ సంధ్యారాణి, జీవీ రమణ, రాజు యాదవ్, మాజీ సర్పంచ్ సుగణ శంకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కులు అందజేత

బోథ్ మండలంలోని గుట్టపక్క తండా గ్రామానికి చవాన్ గణేశ్, చింతలోబరి గ్రామానికి చెందిన చవాన్ సోమ్‌నాథ్ పశువులు చిరుత పులి దాడిలో మృతి చెందాయి. వీరికి అటవీ శాఖ ఆధ్వర్యంలో చవాన్ గణేశ్‌కు రూ.18 వేలు, చవాన్ సోమ్‌నాథ్‌కు రూ.15 వేలు నష్టపరిహారం కింద మంజూరు అయ్యాయి. సంబంధిత చెక్కులను ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్ అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌వో ప్రమోద్, ఎఫ్‌బీవో వినోద్, జూనియర్ అసిస్టెంట్ పరశురాం, జాబిర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఈ నెల 26వ తేదీన నిర్వహించే హీరాసుక జయంతిని విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్, హీరాసుక ఉత్సవ కమిటీ సభ్యుడు గేడం జ్ఞానేశ్వర్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలకు గిరిజ నేతరులతో పాటు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, అన్ని తెగల నాయకులు, మేధావులు, ఉమ్మడి జిల్లాలోని ప్రధాన్ సమాజ్ ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన్ సమాజ్ పెద్దలు విశ్వనాథ్, సోయం రాందాస్, గేడం భరత్, రజనీకాంత్, లక్ష్మణ్, సోనేరావ్ పాల్గొన్నారు.

హీరాసుక చూపిన మార్గాన్ని అనుసరించాలి

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 24: గోండి ధర్మ గురువు హీరాసుక చూపిన మార్గాన్ని అనుసరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని ఎక్స్‌రోడ్డులోని ఆదివాసీ ప్రధాన్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హీరాసుక జయంతి ఉత్సవానికి ఆయన హాజరయ్యారు. హీరాసుక చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన్ సమాజ్ సభ్యులు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా చాందూరి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో భాస్కర్, మెస్రం మనోహర్, మెస్రం షేష్‌నారాయణ, ప్రధాన్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

పెంచిన మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గిరిజన యూనివర్సిటీతో పాటు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. కొత్తగా ఏర్పాటైనా మండలాల్లో జూనియర్ కళాశాలలు నిర్మించాలన్నారు. పెంచిన మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24 : ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు వినోద్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సాయి డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని కోరారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

జేఏసీ నూతన కమిటీలో జిల్లా వాసులకు చోటు

ఎదులాపురం, ఫిబ్రవరి 24 : మాదిగ జేఏసీ నూతన కమిటీలో ఆదిలాబాద్ జిల్లా వాసులకు చోటు లభించింది. మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నక్క రాందాస్, జిల్లా అధ్యక్షుడిగా మల్యాల మనోజ్, ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా మోతేబారిక్‌రావును నియమించినట్లు మాదిగా జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి తెలిపారు. శనివారం వారికి ఉత్తర్వులు అందజేశారు. జిల్లాలో మాదిగ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని పేర్కొన్నారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

తాంసి, ఫిబ్రవరి 24 : మండలంలోని కప్పర్ల గ్రామంలో నిర్వహిస్తున్న రామాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన పల్లకీలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణలతో మహా గణపతి పూజ, హోమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేమ సదానందం, మహేందర్, నారాయణ, యువకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 24 : దంతన్‌పల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహా స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. శనివారం లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ గోడ నిర్మాణం, నీటి వసతి ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ పూజారి హోమం, కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భూమన్న, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బోథ్, ఫిబ్రవరి 24: మర్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సీనియర్ నాయకులు సంజీవ్, నిఖిల్ అప్పు, కమలాకర్, షేక్ అబుద్, కపిల్ జాదవ్, గజానంద్, సుభాష్, మధుకర్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన బొడ్డు గంగారెడ్డిని శనివారం పిప్పల్‌ధరి గ్రామస్తులు సన్మానించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, భూమన్న, మాజీ ఎంపీపీ ముత్యంరెడ్డి, సీనియర్ నాయకులు హాబుత్, గంగాధర్, అశోక్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనాలు ధ్వంసం

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 24: చందునాయక్ తండాలో శనివారం షార్టుసర్క్యూట్‌తో వాహనాలు ధ్వంసమయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..చందునాయక్ తండా గ్రామంలోని సవర్ల(పీరీల బంగ్లా)లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో షార్టుసర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో బంగ్లాలోని పీరీల వస్త్రలు, బట్టలు, బంగారం కాలిబుడిదయ్యాయి. దీంతో బంగ్లా సమీపంలో ఉన్న ఒక మోటర్‌సైకిల్, రెండు ఆటోలకు మంటలు తగిలి పూర్తి కాలిపోయాయని బాధితులు పేర్కొన్నారు. సుమారు రూ.6లక్షల వరకు నష్టం కలిగిందని బాధితులు పేర్కొన్నారు. దీంతో శనివారం ఉదయం సంఘటన స్థలానికి విద్యుత్, రెవెన్యూ శాఖ అధికారులు వెళ్లి పంచనామ నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 24 : తలమడుగు మండలం లచ్చంపూర్, సకినాపూర్ గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టారు. రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, జొన్న, మొక్కజొన్న, నువ్వుల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వేరుశనగలో లద్దె పురుగు ఉధృతంగా ఆశించిందని, నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జొన్న, మొక్కజొన్న పంటలకు కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉందని రైతులు నిఘా ఉంచాలన్నారు. నువ్వులు, పెసర మినుము పంటల్లో తెల్ల దోమ నివారణకు డైఫెంతురాన్ 250 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ శివ శరణ్, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన రాములగుట్ట జాతర

తాంసి, ఫిబ్రవరి 24: పాలోది గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రాములగుట్ట జాతర శనివారం ముగిసింది. శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలిరావడంతో జాతర ప్రాంగణం సందడిగా మారింది. భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24 : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సీఈవో రత్నమాలను కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ జీపీఎఫ్ లోన్స్, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్‌కు సంబంధించిన దరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఉపాధ్యాయుల ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆడె నూర్‌సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాశ్, జీపీఎఫ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఉపాధ్యాయులు దినేశ్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

అక్రమ కలప పట్టివేత

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 24: అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీరయ్య తెలిపారు. శనివారం తెల్లవారు జామున వాయిపేట్ నుంచి సిరికొండకు వెళ్లే మార్గంలో ముందస్తు సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ పసిగట్టి సిరికొండలోని ప్రదేశంలో ట్రాక్టర్‌లో ఉన్న 6 కలప దుంగలను ఖాళీ చేసి ట్రాక్టర్‌తో పారిపోయాడు. అనంతరం ఆరు కలప దుంగలను స్వాధీనం చేసుకొని అటవీ శాఖ సముదాయానికి తరలించారు. ఆ ట్రాక్టర్ భీంపూర్ గ్రామంలోని రాముకు చెందినట్లు తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎఫ్‌బీవో సందీప్, బేస్ క్యాంపు సభ్యులు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి మృతి

గుడిహత్నూర్, ఫిబ్రవరి 24 : మన్నూర్ గ్రామానికి చెందిన కదం నారాయణ(41) వారం రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన భార్య, పోలీసుల వివరాల ప్రకారం.. కదం నారాయణ వ్యవసాయ పనులు చేసేవాడు. ఆయన సొంత పనులకు అప్పులు చేశాడు. అప్పులు ఎలా తీర్చాలన్న బెంగతో మనస్థాపానికి గురై ఈ నెల 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య కదం ఊర్మిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవం

ఇచ్చోడ, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి, లోక కల్యాణార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి సురేందర్, గట్టు మహేశ్, మామిడి గుండయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు సామానపెల్లి సుదర్శన్, విశ్వబ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షుడు తొగటి లక్ష్మణ్, రావుల గోవర్ధన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉట్నూర్, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలో శనివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్ట ప్రభాకర్‌చారి, విశ్వబ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

మాట్లాడుతున్న సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24 : పంటలకు గిట్టుబాటు ధర అడిగినందుకు రైతులపై ఢిల్లీలో కాల్పులు జరిపి